# అపొస్తలుల కార్యముల అధ్యయనము

## (Study of Acts)

**I. యేసు యొక్క రాజ్యము వ్యాప్తి చెందుటలో పరిశుద్ధాత్మ ఆయనకు ఏలాగు సహాయ పడెను?**

యోహాను 14:16; 15:26; 16:12-14 ను చూడుము.

A. యెరూషలేములోని అపొస్తులులతోను మరియు యూదుల సంఘముతోను పరిశుద్ధాత్మ చేసిన పని.

1. శక్తి పొందువరకు యెరూషలేములో నిలిచియుండమని యేసు అపొస్తలు లకు ఆజ్ఞపించెను (లూకా 24:49).
2. ఆత్మను గూర్చిన వాగ్దానము 1:6-8
3. పరిశుద్ధాత్మ వచ్చెను 2:1-4
4 యేసు రాజు అని ప్రకటింపబడెను. 2:36
5. ప్రతి విశ్వాసిలో ఆత్మ నివసించుట. 2:38; 5:32
6. సంఘములో కొంత మంది నాయకులు పరిశుద్ధాత్మపూర్ణులైరి 6:10

B. అపొస్తలులు చేతులుంచుట వలన మార్పుచెందిన సమరయులు పరిశద్ధా త్మను పొందిరి. 8:15

C. యేసు పౌలుకు వ్యక్తిగా ప్రత్యక్షమాయెను 9:5 అతడు పరిశుద్ధాత్మపూర్ణుడాయెను 9:17

D. అన్యులు పరిశుద్ధాత్మను పొందిరి 10:44, 45

E. రాజు కోరుకున్నట్లు పరిశుద్ధాత్మ సువార్త సేవా కార్యక్రమమును నడిపించెను. ఆయన సంఘములకు మరియు వ్యక్తులకు కూడ సహకరించెను. 13:2; 16:7; 19:2; 20:28; 21:11

**II. అపొస్తలుల కార్యములను వివరణాత్మక శాస్త్ర పద్ధతులతో పరిశీలించుట.**

A. మూడు స్థాయిల పద్ధతులను ఉపయోగిస్తూ అపొస్తలులకార్యములను ఒక కథగా చదువుము:

1. వ్యక్తిగత వృత్తాంతములను చదువుము.
2. యేసుక్రీస్తు రాజుగా మరియు యాజకుడుగా (అధిపతి మరియు రక్షకుడు) పనిచేస్తు ఉండగా దేవుడు చేసిన ప్రధానమైన చర్యలు. 5:31
3. చివరి స్థాయి (మానవాళిని దేవుడు సృజించుటలో ఆయన ఉద్దేశమునకు ఈ చర్య ఎలాగు సహకరించినది. లోకమును సృజించి, కాలమును ప్రారంభించక మునుపు దేవుని మనస్సులో ఏమున్నదో చూడుము).

B. "లూకా యొక్క ఉద్దేశ్యమేమిటి?" అని మనము అడగవలసిన అవసర మున్నది. అతను చేసినట్లు, అపొస్తలుల కార్యములలో అతడు ఎన్నుకొన్న వాటిని ఏ ఉద్దేశముతో ఎన్నుకొని ఈ రీతీగా మలిచెను?

1. అపొ. కార్య 6:7; 9:31; 12:24; 16:4 మరియు 19:20లో లూకా యిచ్చిన వివరణను చూడుము. ఈ లేఖనములలో లూకా వర్ణించిన ప్రతి వివరణ తరువాత యేసు తన సువార్త సేవా కార్య క్రమమును భౌగోళికముగా ఇతర ప్రాంతములకు తీసుకొని వెళ్ళినట్లు గమనించగలము.
2. యూదుల నేపథ్యంలో యెరూషలేములో ఏర్పడిన సంఘము నుండి రోమాలో అన్యుల నేపథ్యములో రూపుదిద్దుకొనిన సంఘము వరకు నిరంతరము, ముందుకు సాగుతున్న ఈ ఉద్యమమును పైన చెప్పిన వాటి వెలుగులో 6 భాగాలతో కూడిన కథలుగా చూడగలము. అపొస్త లుల కార్యములలోని కథ లూకా విషయమునుంచిన నిర్మాణము లోనిది. మన విశ్వాసము కొరకు ఆ విషయమును మనమర్థము చేసికొనవలసిన అవసరము ఉన్నది.

C. ముందు చెప్పబడిన ప్రతి భాగమునకు సంబంధించిన చారిత్రాత్మక ఘట్టము:

1. అపొ. కార్య. 1:1-6:7. ప్రతి విషయము యూదుల సంబంధమైనది. రాజ్య సందేశమును స్వీకరించినవారు మతం మార్చుకొన్న వారందరు (సంఘము) యూదులే. పాత నిబంధన లేఖనములలో దేవుడు చేసిన వాగ్దానములే యేసుక్రీస్తు రాజ్య సువార్త ప్రకటనకు ఆధారములుగా వాడబడ్డాయి. సువార్తికులందరు యూదులే, అలాగే వ్యతిరేకించిన వారు (సద్దూకయులు మరియు పరిసయ్యులు) కూడా యూదులే.
2. అపొ. కార్య. 6:8-9:31. యూదయ, గలిలయ మరియు సమరయలో భౌగోళికంగా రాజ్య విస్తరణ. మత ప్రవిష్టులైన సువార్తికులు అపొస్తలు లతో చేరిరి. (గ్రీకు భాష సంస్కృతిని స్వీకరించిన భక్తిగల యూదులే మత ప్రవిష్టులు). ఏడుగురిలో (అందరూ మత ప్రవిష్టులే) ఒకరైన స్తెఫను హతసాక్షియగుట మరియు అన్యులకు అపొస్తలుడగుటకు ప్రత్యేకముగా పిలువబడిన పౌలే ఈ భాగములో కీలకం. అన్యులకు సువార్త ప్రకటింపబడుతూ సువార్త సేవ రోమా చేరుటకు, స్తెఫను హత

మగుట ఒక మార్గము కావచ్చును. ఈ ఉద్యమమునకు యెరూషలేములో నున్న అపొస్తలులు మద్దతుపలికారను విషయమును లూకా ఉదహరించెను (6:2). ఇది చీలిపోయిన ఉద్యమముకాదు.

3. అపొ. కార్య. 9:32-12:24. అన్యులకు దేవుని రాజ్య విస్తరణ. కొర్నేలీ మరియు అతని ఇంటివారికి సువార్త ప్రకటించటంతో ప్రారంభించి అన్యులకు సువార్త ప్రకటించునట్లు యూదా ప్రవిష్టుడు కాని యూదుడైన పేతురును దేవుడు వాడుకొంటు దీనిని ప్రారంభించెను.

4. అపొ. కార్య. 12:25-16:5. ఆసియాలో నున్న అన్యుల లోకములోనికి. క్రీస్తును ఆయన రాజ్యమును గూర్చిన సందేశమును అధికముగా తిరస్క రించిన యూదులకు మొదట సువార్త ప్రకటింపబడవలెననియు మరియు తరువాత సంఘములో అత్యధికముగా సభ్యులను కలిగిన అన్యులకు సువార్త ప్రకటింపబడవలెనని క్రీస్తు ఆదేశమిచ్చియుండెను.

5. అపొ. కార్య. 16:6 -19:20. పశ్చిమ దిశగా ఐరోపాలోనికి-ఆసియాలో కనబడిన అదే ఫలితం అక్కడ కూడా కనబడింది.

6. అపొ. కార్య. 19:21 - 28:31. రోమాయే గమ్యం. ఇంతకు మునుపు ఆసియాలో మరియు ఐరోపాలో ప్రకటించినపుడు వచ్చిన ఫలితము లాంటివే. “కాబట్టి దేవుని వలననైన యీ రక్షణ అన్యజనుల యొద్దకు పంపబడియున్నదని మీరు తెలిసికొందురుగాక” అని పౌలు యూదులతో చెప్పెను (28:28).

D. మొదటి శతాబ్దములో ఏర్పడిన సంఘమునకు ఈలాగు జరగాలనే ఉద్దేశము తోనే లూకా అపొస్తలుల కార్యములను వ్రాసెనా? యెరూషలేములో యూదు లతో ప్రారంభమైన సంఘము, యూదా మత ప్రవిష్టులతో సమరయలోను, మరియు రోమాకు చేరుటలో సంఘము ఎలాగు కట్టబడాలని పరిశుద్ధాత్మ నిర్దేశించెనో, దానిని చూపుటయే లూకా యొక్క ఉద్దేశమా? అన్యుల లోకము నకు రోమా ముఖ్య పట్టణముగా ఉండెను. అపొస్తలుల కార్యముల గ్రంథకర్త యొక్క ఉద్దేశమునకు సంబంధించిన ప్రకటనలో ఉండవలసినవి:

1. మొదటి శతాబ్దములో యేసు చేసిన పనిలో పరిశుద్ధాత్ముని పాత్ర.
2. లూకా పెద్దగా ఆసక్తి చూపని వాటిని గమనిందాము.

   a) అపొస్తలుల కార్యములు అపొస్తలుల జీవిత చరిత్ర కాదు.

   b) ప్రారంభ దినములలో గల సంఘ ప్రభుత్వమును గూర్చి ఇది అంతగా మనకు తెలియపరచుట లేదు.

   c) భౌగోళికముగా సంఘవిస్తరణ గూర్చి తెలియపరచుటకు ఇది సిద్ధాంత గ్రంథం కాదు. క్రేతును గూర్చి (తీతు 1:5) ఇల్లూరికను గూర్చి (రోమా 15:19) మరియు మిగతా అనేక ప్రాంతములను గూర్చి ప్రస్తావనలేదు (1 పేతురు 1:1).

**III. అపొస్తలుల కార్యములను శాస్త్రీయముగా పరిశీలించి మరియు చరిత్రపరంగా ఎదురయ్యే తదుపరి ఇబ్బందులను పరిగణించుట.**

A. ఊహించుట, మనము దేనిని అవశ్యముగా నమ్మవలెనో, ఏలాగు ప్రవర్తింప వలెనో లేక కొన్ని విషయములను ఏలాగు అభ్యాసము చేయవలెనో అనువాటికి సంబంధించి లేఖనములు స్పష్టముగా తెలియపరచక పోయినట్లైతే, అది బైబిలు నియమము కాదని గ్రహించాలి. కేవలం వివరించబడినంత మాత్రాన, వర్ణింపబడినంత మాత్రాన, దానిని ఆధారం చేసికొని అది నియమము ప్రకారము పని చేసినట్లు భావించకూడదు.

B. సిద్ధాంతపరమైన మాటలు మూడు రకాల జాబితాల క్రిందికి వచ్చును గనుక ఈ రీతిగా ఊహించుటకు ఇది కారణమైనది:

1. క్రైస్తవ వేదాంతం (క్రైస్తవులు నమ్మినది)
2. క్రైస్తవ నీతి సూత్రం (క్రైస్తవులు వ్యవహరించవలసిన తీరు)
3. క్రైస్తవ అనుభవం లేక అభ్యాసము (క్రైస్తవులు చేయు పనులు)

C. అందువలన, పైన చెప్పిన వర్గములలోనే మున్ముందు ప్రాథమికమైనవి మరియు మాధ్యమికమైనవి అను రెండు స్థాయిలలోనున్న మాటలను వర్గీక రించుదము.

**ప్రాథమిక స్థాయి:** ఈ స్థాయిలో స్పష్టమైన ప్రతిపాదన లేక అనివార్యమైన మాటల నుండి వచ్చిన బోధ సంబంధమైన ప్రకటనలున్నవి. (లేఖనములు బోధించుటకు ఉద్దేశించునవి)

**మాధ్యమిక స్థాయి:** అనుకోకుండా జరిగిన సంఘటనలు అనగా ఊహ లేక చరిత్రలో ముందుగా జరిగిన సంఘటనలవలన ఇక్కడ ఇలాంటి మాటలను చూడ గలము.

Gordon D.Fee and Douglas Stuart చే రచించబడిన “How to Read The Bible for All Its Worth” అనే గ్రంథములో పైనచెప్పిన సూత్రములను చూడగలము. pp 107-125.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. యేసు తన సువార్తీకరణ పద్ధతులలో తాను రాజుగా ఉండి అపొస్తలులతో పాటు ఎలా పని చేయునో అనే దానిని గూర్చి యేసు ఇచ్చిన చివరి ఆజ్ఞల వివ రాలను అపొస్తలుడైన యోహాను నమోదు చేసాడు. యోహాను సువార్త నుండి పేర్కొనబడిన లేఖనములను దయచేసి చదవండి. యేసు తాను దేవుని సింహా సనము నొద్దకు తిరిగి వెళ్లిన తరువాత అపొస్తలుల కొరకైన ఆయన బోధలను మరియు ఆజ్ఞలను వారితో ఎలా సంభాషించటానికి ప్రణాళిక వేసెను?
2. సువార్తీకరణలోను మరియు ఆయన సంఘ నిర్మాణములోను యేసుకు సహకరించే మొదటి ప్రశ్నకు మీరిచ్చిన జవాబును మరికొన్ని విధాలుగా పేర్కొనండి.
3. మూడు స్థాయిల పద్ధతిలో ఒక వృత్తాంతమును చదవడం అంటే ఏమిటి?
4. అపొస్తలుల కార్యములను వ్రాయడానికి లూకా ఉద్దేశములో "భౌగోళిక ప్రాంతములు" కారణముగా ఎలా కనబడుతున్నాయి?
5. లేఖనాల మొదటి విభాగములో శ్రోతల సువార్తీకరణకు ఆధారముగా పాత నిబంధన నుండి తీసుకోబడిన వాగ్దానములు వాడబడతాయని మనము ఎందుకు ఆశిస్తాము (అపొ. కార్య. 1:1-6:7)?
6. అపొస్తలులకార్యములను చదవడానికి సరైన వివరణాత్మక సామీప్యముగా తెలియజేయబడిన ఈ ఆరు విభాగముల కోణాల వద్దకు (లేఖన భాగముల ప్రారంభము మరియు ముగింపు) మనము ఎలా చేరుకుంటాము?
7. యేసు సువార్తీకరణ విస్తరణలో పౌలు చేత క్రైస్తవుల హింస మరియు స్తెఫను హతసాక్షి కావడం అనేవి ఎలాంటి పాత్రను పోషించాయి?
8. యూదా మత ప్రవిష్టుడు అనే దానిని వివరించుము.
9. లోకములోని ప్రజలందరికి రాజ్యమును బోధించుట కొరకై రాజు యొక్క స్థిరమైన క్రమానుసారమైన పద్ధతి ఏమిటి?
10. కేవలం యూదుల కొరకైన సువార్తీకరణ ప్రయాస తరువాత, ప్రపంచ సువార్తీకరణ కొరకు యేసు యొక్క క్రమానుసారమైన పద్ధతికి సంబంధించి పౌలు యొక్క సమయమును మరియు శక్తిని ఎవరు పొందియున్నారు?
11. అపొస్తలులకార్యములను నమోదు చేయడానికి ఉన్న లూకా ఉద్దేశమును మనము దృఢపరచడానికి (ఉద్దేశవాక్యము) అతడు శ్రద్ధను కనుపరచని కొన్ని సంగతులు ఏమిటి?
12. అపొస్తలుల కార్యములలోని ఏ వృత్తాంతమందైనా సరే పరిశుద్ధాత్మ ఎందుకని తప్పక ఉండాలి?
13. బైబిలు వృత్తాంతము అంటే ఏమిటి?
14. అపొస్తలుడైన పౌలు రోమాకు వచ్చినప్పుడు సువార్తీకరణలో యేసు క్రమాను సారమైన పద్ధతిని అనుసరించే విషయంలో జాగ్రత్తగా ఉండెను. ఆసియా మరియు ఇతర ఐరోపా పట్టణములలో జరిగినట్లుగా ఏ విధంగా ఫలితములు ఒకేలా వున్నాయి?